ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.11.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు గ్యాబోరోన్‌లో బోట్స్వానా అధ్యక్షులు - డూమా బోకోతో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు.

2. భారత్ - సౌదీ అరేబియా దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు , సాంకేతికత, ఇంధనం, మౌలిక సదుపాయాలు మరింత పెంచుకోవడంపై చర్చించినట్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ తెలిపారు.

3. పాశ్చాత్య దేశాలు ఆవిర్భవించక ముందే భారత్ - దేశీయంగా విత్తనాలను అభివృద్ధి చేసుకుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

4. న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో ఈరోజు పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**EVE PRESIDENT-BOTSWANA BILATERALS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు గ్యాబోరోన్‌లో బోట్స్వానా అధ్యక్షు లు - డూమా బోకోతో ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. వాణిజ్యం, పెట్టుబడి, వ్యవసాయం, ఆరోగ్యం, రక్షణ, మైనింగ్, నైపుణ్యం, డిజిటల్ టెక్నాలజీలో సహకారాన్ని విస్తరించడానికి

ఇరువురు  నాయకులు అంగీకరించారు.   ఆరోగ్య సంరక్షణ , ఔషధ రంగంలో సహకారంపై ఇరుపక్షాలు ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

**బైట్ ... ద్రౌపది ముర్ము**

దశాబ్దాల తరబడి చి  రుత పులు లు అంతరించిపోయిన తర్వాత భారత్    లో వాటిని తిరిగి ప్రవేశపెట్టడం భారత్  చేపట్టిన ఒక  వినూత్న ప్రయత్నమని రాష్ట్రపతి అన్నారు.  బోట్స్వానా - భారతదేశానికి తరలించడానికి 8 చిరుతలను విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించిం   ది. రేపు బోట్స్వానాలో ముర్ము సమక్షంలో ఈ చిరుతలను  అప్పగిస్తారు.

**బైట్ ... ద్రౌపది ముర్ము ... చీతాల అప్పగింత**

బోట్స్వానాకు యాంటీరెట్రోవైరల్ మందులను పంపిస్తామని ముర్ము ప్రకటించారు. ఈ మందులను HIV ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. భారత్ - ఔషధాల తయారీలో, ముఖ్యంగా జనరిక్ ఔషధాల తయారీలో ప్రముఖమని, ఈ అవగాహన ఒప్పందం వల్ల బోట్స్వానా ఆరోగ్య సంరక్షణలో సమస్యలను పరిష్కరిస్తుందని అధ్యక్షుడు డూమా బోకో అన్నారు. ARV మందులను సరఫరా చేస్తున్నందుకు భారతదేశానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

**FUR REV. PM LNJP HOSPITAL**

మొన్న   సోమవారం దేశ రాజధానిలో జరిగిన కారు పేలుడులో గాయపడిన వారిని పరామర్శించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు లోక్ నాయక్ జై ప్రకాష్ నారాయణ్ ఆసుపత్రిని సందర్శించారు. భూటాన్‌లో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీ చేరుకున్న వెంటనే ప్రధానమంత్రి ఆసుపత్రికి చేరుకున్నారు. గాయపడిన వారితో మోదీ      మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.     ఘటన వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**GOYAL-SAUDI ARABIA**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ఈరోజు న్యూఢిల్లీలో సౌదీ అరేబియా పెట్టుబడుల శాఖ మంత్రి ఖలీద్ ఎ. అల్-ఫలిహ్, ప్రతినిధి బృందంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను మరింతగా పెంచుకోవడం , సాంకేతికత, ఇంధనం, మౌలిక సదుపాయాలు , స్టార్టప్‌లలో వాణిజ్యం , పెట్టుబడులను మరింత పెంచడం వంటి అంశాలపై చర్చించినట్లు గోయల్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలిపారు. భారత్, సౌదీ అరేబియా మధ్య భాగస్వామ్యం మరింత బలపడుతోందని కూడా మంత్రి అన్నారు.

**NSD**

**SHIVRAJ PPVFRA**

దేశ నాగరికతకు వ్యవసాయం పునాదని , పాశ్చాత్య దేశాలు ఆవిర్భవించక ముందే భారత్ - దేశీయంగా విత్తనాలను అభివృద్ధి చేసుకుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన మొక్కల రకాలు , రైతు హక్కుల సాధికారత 21వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగిస్తూ మంత్రి... మొక్కల రకాల రక్షణ కోసం చట్టాన్ని రూపొందించిన దేశాలలో భారత్ ప్రపంచంలోనే మొట్టమొదటి దేశ మని చౌహాన్ చెప్పారు. విత్తనాల సంరక్షణ కోసం ప్రభుత్వం 15 లక్షల రూపాయల కేటాయిం చిందని, దేశంలో 30 వేలకు పైగా వరి వంగడ రకాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో సహకారం అందించిన రైతుల ను, విత్తన సంరక్షణకారులను శివరాజ్ సింగ్ చౌహాన్ అభినందించారు.

**NSD**

**NIRMALA-MEET:**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు న్యూఢిల్లీలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారితో జరిగిన మూడవ ప్రీ-బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. రాబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి ఈ సమావేశం జరిగిందని ఆర్థిక మంత్రిత్వ

శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలియజేసింది. ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి , సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**JITENDRA SINGH-CONFERENCE**

485 కోట్ల రూపాయల వ్యయంతో దేశ వ్యాప్తంగా నాలుగు హైడ్రోజన్ వ్యాలీలను అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన గ్రీన్ హైడ్రోజన్‌పై 3వ అంతర్జాతీయ స దస్సులో ప్రసంగిస్తూ మంత్రి... స్వయం-ఆధారిత హైడ్రోజన్ ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ దేశాల్లో భారత్ కీలక పాత్ర వహిస్తోందని అన్నారు. స్వచ్ఛమైన ఇంధనం దేశాభివృద్ధికి ఆర్థిక, సాంకేతిక, వ్యూహాత్మక అవసరమని జితేంద్రసింగ్ స్పష్టం చేశారు. భవిష్యత్తు కోసం స్థిరమైన పరిష్కారాలు సాధించడానికి - ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలను కలిపి ఒక నమూనా ద్వారా భారత్ స్వచ్ఛమైన ఇంధన పరివర్తన కలిగి ఉంటుందని అన్నారు. లక్ష కోట్ల రూపాయల పెట్టుబడితో ఇటీవల ప్రారంభించిన డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ RDI పథకం డీప్-టెక్, క్లీన్ ఎనర్జీ ఇన్నోవేషన్‌ను వేగవంతం చేస్తుందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

**NSD**

**BROADCASTING DAY CELEBRATION- AKASHVANI**

న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో ఈరోజు పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రసార భారతి చైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా , అనేక మంది కళాకారులు కలిసి బాపు స్టూడియోలో మహాత్మా గాంధీకి ఇష్టమైన భక్తి గీతాలను ఆలపించారు. 1947లో ఇదే రోజున ఆకాశవాణి ద్వారా మహాత్మా గాంధీ చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2 వేలవ సంవత్సరంలో, అప్పటి కేంద్ర

సమాచార, ప్రసార శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్ దినోత్సవంగా జరుపుకుంటామని ప్రకటించారు. అప్పటి నుండి , ఆకాశవాణి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని ప్రత్యేక కార్యక్రమాలతో జరుపుకుంటోంది.

**NSD**

**REV MEA – UNDP**

విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ ఈరోజు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ తాత్కాలిక నిర్వాహకుడు హవోలియాంగ్ జు ఇన్‌ను న్యూఢిల్లీలో కలు సుకున్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, డిజిటల్ విధానాన్ని అవలంభించడంలో సహకారం గురించి చర్చించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి , వాతావరణ మార్పుల వల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవడానికి భారత్ సహాయం అందిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**PURASKAR:**

2025 సాహిత్య అకాడమీ-బాల సాహిత్య పురస్కారాన్ని ఈ నెల 14న న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారు. బాల సాహిత్య శైలిలో జరిగిన రచనలకు వార్షిక అవార్డులను సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ ప్రదానం చేస్తారు. అవార్డు గ్రహీతలకు కాంస్య ఫలకంతో పాటు 50 వేల రూపాయల చెక్కును కూడా అందిస్తామని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలి పింది. హిందీ సాహిత్యంలో, ఏక్ బటే బరాహ్ రచనకు సుశీల్ శుక్లాకు , ఇంగ్లీషులో దక్షిణ్: సౌత్ ఇండియన్ మిత్స్ అండ్ ఫేబుల్స్ రీటోల్డ్ రచనకు నితిన్ కుశాలప్పకు అవార్డును ప్రదానం చేస్తారు.

**NSD**

**GAURAV :: LAXMI EP-II 12.11.2025**

**EVE PRESIDENT-BOTSWANA BILATERALS**

President Droupadi Murmu held bilateral talks with President Duma Boko of Botswana in Gaborone today and discussed several bilateral, regional and global issues of mutual interest. The leaders agreed to expand

cooperation in trade & investment, agriculture, health, defence, mining, skilling and digital technology.

The two sides also signed MoU on cooperation in the healthcare and pharmaceuticals sector. President Murmu also announced India's decision to send ARV medicines to Botswana. Antiretroviral (ARV) medicines are used to treat HIV infections. President Duma Boko noted that India is a leading manufacturer of pharmaceuticals, especially generic medicines, and that the MoU will facilitate Botswana's access to quality affordable medicines, solving a persistent problem in Botswana's healthcare. He thanked India for the offer on ARV medicines.

An important announcement on Project Cheetah was also made. It is a unique initiative of India to reintroduce Cheetahs in India, decades after their extinction. It was announced that Botswana will be donating 8 Cheetahs to be translocated to India. A symbolic handover of the cheetahs will be done in the presence of President Murmu in Botswana tomorrow.

President Duma Boko praised India’s pivotal role in his country’s growth, citing strong cooperation in education, health, defence, and skilling. He added that landmark Indian judgments on the right to life and patents are relevant to Botswana’s legal system as well. Calling India’s digital transformation an inspiration, he said its success in serving 1.4 billion people offers valuable lessons for Botswana’s own digital journey. He also praised India's Global South push and Prime Minister Narendra Modi's initiatives like the International Solar Alliance.

President Murmu also visited Diamond Trading Company Botswana after the meeting with President Duma Boko. Trade in Diamonds has traditionally dominated India-Botswana economic relations, with India being one of the important destinations for diamonds exported from Botswana. The majority of the diamond cutting and polishing units in Botswana are owned by the Indian diaspora.

This is the first ever State Visit to Botswana by an Indian Head of State. It is also the first State Visit that Botswana is hosting after President Boko assumed the office last year.

**<>MANISH SHIVA ZOLE/WHATSAAP/1646 hrs.**

**GAURAV EP-I 12.11.2025**
**FUR REV. PM LNJP HOSPITAL**

Prime Minister Narendra Modi today visited Lok Nayak Jai Prakash Narayan Hospital to meet those injured in the car blast that occurred in the national capital on Monday.  The Prime Minister reached the hospital immediately after landing in Delhi following the conclusion of his two day visit to Bhutan. **Mr Modi interacted with the injured and wished them a speedy recovery. He was also briefed by officials and doctors at the hospital. In a social media post, Mr Modi said, those behind the conspiracy will be brought to justice.**

**<><>BHANU/1510 HRS**

**GAURAV EP-I 12.11.2025**

**BROADCASTING DAY CELEBRATION- AKASHVANI**

The Public Service Broadcasting Day was observed at Akashvani Bhawan in New Delhi today. The Chairman of Prasar Bharati Navneet Kumar Sehgal also attended the programme. On the occasion, several artists came together and sang devotional songs loved by Mahatma Gandhi at the Bapu Studio. The Public Service Broadcasting Day is observed every year to mark the historic address of Father of the nation Mahatma Gandhi through akashvani on this day in 1947. In the year 2000, the then Union Minister for Information and Broadcasting  Sushma  Swaraj  announced that this special day would be celebrated as Public Service Broadcasting Day. Since then, Akashvani has celebrated the occasion every year with special programmes and events.

**<><>SAMARTH/ISHANI/1729 HRS**

**GAURAV EP-I 12.11.2025**

**SHIVRAJ PPVFRA**

Union Agriculture Minister Shivraj Singh Chouhan today said that agriculture has been the foundation of the country's civilization and even before the rise of the Western nations; India developed its own seeds. Addressing the 21st Foundation Day of the Protection of Plant Varieties and Farmers' Rights Authority in New Delhi , Mr Chouhan highlighted that India is the first country in the world to enact a law for the protection of plant varieties. He mentioned that the government has a provision of 15 lakh rupees for the conservation of seeds, so that farmers can create the necessary structures to preserve various varities of seeds. The Minister added that over 30 thousand varieties of rice are found in the country. Mr Chouhan appreciated the efforts of all the farmers and seed conservators

for their valuable contribution in the agriculture sector.

**<><>ADITYA/1730 HRS**
**GAURAV EP-I 12.11.2025**
**REV MEA - UNDP**

Secretary (West) in Ministry of External Affairs Sibi George today met Acting Administrator of United Nations Development Programme Haoliang Xu **in New Delhi** and discussed collaboration between the two to achieve Sustainable Development Goals (SDGs) and digital transformation. The Ministry of External Affairs said that India is currently offering assistance to foster South-South cooperation to achieve SDGs and address climate action in developing countries. They also discussed the evolving dynamics in the United Nations and the need for reforms as the body turns 80 this year.
**<><>RISHU/1732 HRS**
**GAURAV EP-I 12-11-2025**
**GOYAL-SAUDI ARABIA**

Union Commerce and Industry Minister Piyush Goyal met the Investment Minister of Saudi Arabia Khalid A. Al-Falih and his delegation in New Delhi today. In a social media post, Mr. Goyal said that during their meeting they discussed ways to further deepen India-Saudi Arabia economic ties, advancing trade and investment in tech, energy, infrastructure, and startups among other sectors. The Minister added that the partnership between India and Saudi Arabia is growing stronger, building on mutual trust and shared prosperity.

**PRIYA/1735 HRS**

**GAURAV EP-I 12.11.2025**
**JITENDRA SINGH-CONFERENCE**

Union Science and Technology Minister Dr. Jitendra Singh today said that four Hydrogen Valleys are being developed across the country with a total investment of 485 crore rupees to demonstrate the full hydrogen value chain. Addressing the 3rd International Conference on Green Hydrogen in New Delhi, the Minister said that India is a key part of the global transition to Self-Reliant Hydrogen Economy. Dr. Singh highlighted that that clean energy is no longer a matter of environmental choice, but is

an economic, technological, and strategic imperative for the nation's growth. He added that India's clean energy transformation is being driven by a collaborative model bringing together government, industry, and academia to build sustainable solutions for the future. The Minister further asserted that the country will not merely adopt clean technologies but will invent them, lead them, and ignite the world with its vision and grit. Dr. Singh expressed that the recently launched Development and Innovation (RDI) Scheme with a corpus of 1 lakh crore rupees will Accelerate Deep-Tech and Clean Energy Innovation.

**PRIYA/1756 HRS MN DP-I**

**12.11.2025**

**NIRMALA-MEET**

Finance and Corporate Affairs Minister Nirmala Sitharaman today chaired the third Pre-Budget Consultation with the stakeholders from Micro, Small and Medium Enterprises in New Delhi. In a social media post, the Ministry of Finance informed that the meeting was held in connection with the forthcoming Union Budget. The Ministry further said that the meeting was also attended by Union Minister of State for Finance Pankaj chaudhary and senior officials of Ministry of MSME.

**<><>SAMARTH/ADITYA/1305 HRS**